


# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY





బుధవారం 8-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 10 రూ॥ 6.00




## రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డు రాదు!

- రాజకీయాలు వేరు... అభివృద్ధి వేరు అనే బేసిక్ సూత్రం గుర్తించాలి
- మూసీ ప్రక్షాళన, అమరావతి నిర్మాణం విషయంలో ప్రతిపక్షాల వైఖరిపై విమర్శలు

నేటిధాత్రి డెస్క్ :
రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. ఈ రెండింటిని కలగలిపి చూస్తే అభివృద్ధి

12 లో

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ?



- అంతర్జాతీయ మీడియాలో ఊహాగానాలు
- ఇరాన్ అధికారిక ధృవీకరణ మాత్రం లేదు

టెహ్రాన్, నేటిధాత్రి:
ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై అంతర్జాతీయంగా అనేక

12 లో



## అంతర్జాతీయంగా అనిశ్చితి

- ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు
- నష్టాలతో ప్రారంభమైన దేశీయ సూచీలు
- చమురు ధరలు, రూపాయి బలహీనతతో మదుపర్లలో ఆందోళన

ముంబయి, నేటిధాత్రి:
అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల

12 లో

## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

- ఇక నుంచి 5 కేజీల రెండు సిలిండర్ల సరఫరా
- రాష్ట్రాలకు కేంద్రం కీలక సూచనలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
వలస కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది.

12 లో

## సీఎస్‌కేకు ఏమైంది?

- నాయకత్వ సమస్యతో సతమతం
- వరుసగా మూడు మ్యాచ్‌ల ఓటమిపై అభిమానుల్లో ఆందోళన



చెన్నై, నేటిధాత్రి:
ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శన ఆ జట్టు అభిమానులను తీవ్ర

12 లో





# విజయన్ మోడీ మంచి మిత్రులు

## రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్

- కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
- ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

తిరువనంతపురం, నేటిధాత్రి:
కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లీలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

## రూ. 39,436 కోట్లతో 31 ప్రాజెక్టులకు ఆమోదం

### చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్



అమరావతి, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.
ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగావకాశాలు కలగనున్నట్లు అధికారులు తెలిపారు. అమరావతి క్వాంటం వ్యాలీలో మూడు సంస్థల ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ లభించింది. రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. అలాగే సాగు వ్యర్థాల వినియోగం, ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక యూనిట్లు, సౌరవిద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాయలసీమను సౌరవిద్యుత్ కేంద్రంగా తీర్చిదిద్దాలి అని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 325 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉందని అధికారులు వివరించారు.

# రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్

## తెలంగాణలో మా పార్టీ వారు చూసుకుంటారని ఎద్దేవా



తిరువనంతపురం, నేటిధాత్రి:
తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిప్పికొట్టారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు. తమ పార్టీ నేతలు అక్కడ రేవంత్ వ్యవహారంపై మాట్లాడుతారని అన్నారు. నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. 'మీ అసహనపూరిత వ్యాఖ్యలకు నేను అదే రీతిలో స్పందించను. మీరు నా రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఒక అతిథికి చేయాల్సిన అన్ని మర్యాదలు చేస్తానని మాట ఇస్తున్నా. ప్రస్తుత తెలంగాణ పరిస్థితికి మీరు నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24ని ప్రామాణికంగా చూపిస్తున్నారు. ఆ సూచీ డిసెంబర్ 2023తో ముగిసిన బీఆర్ఎస్ పదేళ్ల దుష్పరిపాలనను ప్రతిబింబిస్తుంది. మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేరళ ప్రజలకు మీ హయాంలో ఏం జరిగిందో చూపించండి' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

- ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూ దందా
- బీఆరఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం
- హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రశ్నించే గొంతులను పోలీసు బలంతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడం దుర్మార్గమని ఆయన ఆరోపించారు. రైతులకు మద్దతుగా వెళ్లిన బీఆరెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మరియు ఇతర నేతలను నిర్బంధించడం, అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని కేటీఆర్ అభివర్ణించారు.
"రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో విఫలమైన ప్రభుత్వం... ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూములపై పడుతోంది" అని కేటీఆర్ మండిపడ్డారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ప్రభుత్వం, భూములను కబ్జా చేయడంలో మాత్రం విపరీత ఆసక్తి చూపుతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకున్నట్టు భూములను పంచుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. అరెస్టులు, అక్రమ కేసులు, జైళ్లు బీఆరఎస్ నాయకులకు కొత్త కాదని, ప్రజల పక్షాన పోరాటం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని హెచ్చరించారు.

# ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ



- పరిగిలో భూములు లాక్కునే యత్నం
- సీఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
- పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్
- శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

హైదరాబాద్, నేటిధాత్రి:
పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు.
పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా?

- ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు
- హరీష్ రావు అరెస్ట్‌ను ఖండించిన బీఆరెస్ నేతలు



హైదరాబాద్, నేటిధాత్రి:
పరిగి పర్యటనకు వెళ్లకుండా హరీష్ రావును అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆరెస్ నేతలు తీవ్రంగా

12 లో

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం




- 9వ తేదీ నుంచి 29 వరకు అమలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6:30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, వాటి ఫలితాలను ప్రకటించడం నిషేధమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ నిర్దిష్ట కాలంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 126ఎ ఉల్లంఘనగా పరిగణిస్తామని హెచ్చరించింది.
ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష , జరిమానా లేదా రెండూ విధించవచ్చని తెలిపింది.

12 లో

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

### పేదలపై బీజేపీ సర్కార్‌ది కక్షపూరిత వైఖరి





- ఉపాధి హామీ పని దినాలను సగానికి తగ్గించి పేదల పొట్ట కొడుతున్నారు
- పేదల పొట్టే కొట్టేలా కేంద్రం వ్యవహరిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?
- మోడీతో కొట్లాడి ఉపాధి హామీకి రావాల్సిన నిధులు తీసుకురావాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి

12 లో



# నేటిధాత్రి®
తెలుగు వార్తా పత్రిక



బుధవారం 8-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 10 రూ॥ 6.00

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “21 మైలు రాళ్లు ” దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **“22 వ వసంతం”** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## “నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 8-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 10 రూ॥ 6.00


# ఈ నెల 19న యాదాద్రిలో

# "విశ్వశాంతి మహాయజ్ఞం"

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

- విశ్వశాంతి మహాయజ్ఞంలో పాల్గననున్న 108 మంది దంపతులు
- 1008 దంపతులచే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం
- చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులచే ప్రవచనం



- సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు
- మున్నూరు కాపు సంఘం భవన్‌లో కార్యక్రమాల నిర్వహణ
- ఐదువేల భక్తులు హాజరవుతారని అంచనా
- మధ్యాహ్నం, రాత్రి అన్నప్రసాద వితరణ



గుండు జగదీష్ కుమార్ (JK)
ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్
9848195080





## భక్తులకు నిర్వాహకుల ఆహ్వానం

హైదరాబాద్, నేటిధాత్రి:
యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 19న మున్నూరు కాపు భవన్‌లో "విశ్వశాంతి మహాయజ్ఞాన్ని" నిర్వహించనున్నారు. ఇదే సమయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం కూడా జరుపుతారు. ఈ బృహత్ కార్యక్రమంలో పాల్గనేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఆహ్వానించారు. ప్రపంచం యుద్ధాలతో అట్టుడికిపోతున్న తరుణంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం ఒక యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈనెల 19న, ఉదయం 6 గంటనుంచి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమాలు జరుగుతా యి.

వీటిల్లో అతి ముఖ్యమైనవి 108 దంపతులతో శ్రీ సుదర్శన నరసింహ విశ్వశాంతి మహాయజ్ఞం, 1008 దంపతులతో నిర్వహించే శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం. ఈ సందర్భంగా చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సి.ఎస్. రంగరాజన్ తన ప్రవచనాన్ని వినిపిస్తా రు. మహిళలు ప్రత్యేకంగా విష్ణు సహస్రనామ పారాయణం చేస్తారు. ఈ అద్భుత ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఐదువేల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గని స్వామి కృపకు పాత్రులు కావాలని మున్నూరు కాపు సంఘం నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. ఉదయం 6 గంటలనుంచి 8గంటల వరకు గణేష్ పూజ వుంటుంది. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు శ్రీ సుదర్శన నారసింహ విశ్వశాంతి మహాయజ్ఞం నిర్వహిస్తారు. 12 నుంచి 1.30 గంటల వరకు శ్రీ లక్ష్మీ నార సింహ కళ్యాణ మహోత్సవం జరుపుతారు. మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల వరకు శ్రీ విష్ణు సహస్రనామ పరాయణం, సాయంత్రం 4 గంటలనుంచి 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తా రు. రాత్రి 7గంటల నుంచి 8.30 గంటల వరకు ఆధ్యా త్మిక ప్రసంగాలు, రాత్రి 8.30 గంటల నుంచి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ వుంటుందని నిర్వాహకులు తెలిపారు.



కట్ట శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ "నేటిధాత్రి 9" డిజిటల్ మీడియా, ఎడిటర్ నేటిధాత్రి, డైరెక్టర్ ధాత్రి గ్రూప్స్
8520007444

"విశ్వశాంతి మహా యజ్ఞానికి" భక్తులందరూ విచ్చేసి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటూ మీ..




## యాదాద్రి క్షేత్ర చరిత్ర

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం తెలంగాణలో పురాతన పుణ్యక్షేత్రం. ఇది శ్రీమహావిష్ణు వు అవతారమైన లక్ష్మీనరసింహస్వామి కొలువైవున్న క్షేత్రం. పురాణ కథనం ప్రకారం యాద మహర్షి ఇక్కడి గుహలో తపస్సు చేయగా అందుకు సంతోషించిన లక్ష్మీనరసింహస్వామి ఐదు రూ పాల్లో ఆయనకు దర్శనమిచ్చారు. అందువల్ల ఈ క్షేత్రాన్ని పంచ నారసింహక్షేత్రమని కూడా పి లుస్తారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా వుండగా, చిన్నజీయర్ స్వామి మార్గదర్శకత్వంలో ఈ ఆలయాన్ని పూర్తి రాతితో పునర్నిర్మించారు.

పురాణ కథనం ప్రకారం త్రేతాయుగంలో ఋష్యశృంగ మహర్షి కుమారుడైన యాద రుషి కొండ పై వున్న గుహలో నరసింహస్వామికోసం దీర్ఘకాలం తపస్సు చేశారు. ఆయన తపోదీక్షకు సంతసించిన స్వామి, జ్వాల, గండభేరుండ, యోగానంద, ఉగ్ర, లక్ష్మీ నరసింహస్వామి రూపాల్లో ఆ యనకు దర్శనమిచ్చారు. జ్వాలా నరసింహ స్వామి సర్పరూపంలో, యోగానంద నారసింహుడు ధ్యానముద్రలో, గండభేరుండ నరసింహుడు పక్షి రూపంలో, ఉగ్రనరసింహుడు హిరణ్యకశిపుడిని సంహరించిన రూపంలో, లక్ష్మీ నరసింహుడు శాంతమూర్తి మహాలక్ష్మితో కలిసి దర్శనమిస్తారు. ఇక్కడ స్వామి స్వయంభువు. గుహలో స్వయంగా వెలిసారు. యాద మహర్షి తపస్సు చేసినందువల్ల ఈ కొండకు యాదగిరి గుట్ట అని పేరు వచ్చింది. ఈ ఆలయ మూలాలు స్కందపురాణంలో కనిపిస్తాయి. ఆలయశిఖరంపై బంగారు సుదర్శన చక్రం అమర్చబడి వుంటుంది. ఇది భక్తులకు మార్గనిర్దేశం చేస్తుందని, కొన్ని సార్లు దానంతట అదే తిరుగుతుందని నమ్ముతారు.

2014 తర్వాత ఉక్కు వాడకుండా సాంప్రదాయ పద్ధతులను అనుసరించి ఆలయాన్ని ఒక భారీ రాతి కట్టడంగా నిర్మించారు. ఈ ఆలయం యాదాద్రి భువనగిరి జిల్లాలో, హైదరాబాద్ నగరానికి 60 కిలోమీటర్ల దూరంలో వుంది. ఈ ఆలయం వైష్ణవ ఆగమశాస్త్రాలలోని పూజ్యమైన టెంకలై సంప్రదాయాన్ని అనుసరిస్తుంది. ఇక్కడ నరసింహస్వామి ఐదు రూపాల్లో కొలువై వున్నందువల్ల దీన్ని "పంచ నారసింహ క్షేత్ర"మని పిలుస్తారు.

క్రీ.శ.12వ శతాబ్దలో కాకతీయులు, ఆ తర్వాత 15వ శతాబ్దంలో విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు ఈ దేవాలయాన్ని సందర్శించి అభివృద్ధి చేసినట్టు చరిత్ర చెబుతోంది. ఇక్కడ స్వా మిని "వైద్య నరసింహ" అని కూడా పిలుస్తారు. నలభయి రోజుల పాటు మండల ప్రదక్షిణలు చేస్తే దీర్ఘకాలిక వ్యాధులు, గ్రహదోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ఆలయాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా పునర్‌నిర్మించారు. సిమెంట్ స్టీల్ వాడకుండా కేవలం కృష్ణశిలతో ఆగమ శాస్త్రాల ప్రకా రం ఆలయ నిర్మాణం అద్భుత రీతిలో సాగింది. గర్భాలయ విమాన గోపురానికి పెద్ద ఎత్తున బంగారం తాపడం చేశారు.





నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22 ND ANNIVERSARY

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 8-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 10 రూ॥ 6.00


# "Vishwa shanti Maha Yagam" at Yadadri on the 19th of This Month

## Organized Under the aegis of the munnuru kapu Association

- 108 couples to participate in the Vishwa Shanti Maha Yagnam
- Sri Lakshmi Narasimha Swamy Kalyanam (Celestial Wedding) to be performed by 1,008 couples
- Spiritual discourse by the Chief Priest of the Chilkur Balaji Temple
- Cultural and spiritual programs



- Events to be held at the Munnuru Kapu Association Bhavan
- *An estimated 5,000 devotees expected to attend*
- Distribution of 'Annaprasadam. (sacred food) during the afternoon and evening



Gundu Jagadeesh Kumar (JK)
Organizing Committee Member
Ph: 9848195080

HYDERABAD, NETIDHATHRI:

A "Vishwa Shanti Maha Yagnam" (Great Sacrifice for World Peace) is set to be conducted at the Munnuru Kapu Bhavan within the holy pilgrimage site of Yadadri on April 19th. Concurrently, the Kalyana Mahotsavam (Grand Celestial Wedding Ceremony) of Sri Lakshmi Narasimha Swamy will also be celebrated. Union Minister of State for Home Affairs, Bandi Sanjay, has been invited to participate in this monumental event. At a time when the world is in turmoil due to conflicts and wars, the Munnuru Kapu Association is organizing this Yagnam specifically to pray for global peace. As part of this initiative, various programs will take place on the 19th of this month, running from 6:00 AM to 10:00 PM.

Among these events, the most significant are the "Sri Sudarshana Narasimha Vishwa Shanti Maha Yagnam"—to be performed by 108 couples—and the "Sri Lakshmi Narasimha Swamy Kalyana Mahotsavam," which will be conducted by 1,008 couples. On this auspicious occasion, Sri C.S. Rangarajan, the Chief Priest of the Chilkur Balaji Temple, will deliver a spiritual discourse. Additionally, women devotees will perform a special recitation of the Vishnu Sahasranama. It is estimated that five thousand devotees will attend this magnificent spiritual event. The organizers of the Munnuru Kapu Association appeal to devotees to participate in large numbers and receive the divine grace of the Lord. These programs will be broadcast live. The Ganesh Puja will be held from 6:00 AM to 8:00 AM. From 9:00 AM to 12:00 PM, the Sri Sudarshana Narasimha Vishwashanti Mahay agnam (Great Sacrifice for World Peace) will be conducted. The Sri Lakshmi Narasimha Kalyana Mahotsavam (Divine Marriage Ceremony) will take place from 12:00 PM to 1:30 PM. Anna Prasadam (sacred food) distribution is scheduled from 1:30 PM to 3:00 PM, followed by the Sri Vishnu Sahasranama Parayanam (Chanting of the Thousand Names of Vishnu) from 3:00 PM to 4:00 PM, and cultural programs from 4:00 PM to 5:00 PM. The organizers further informed that spiritual discourses will be held from 7:00 PM to 8:30 PM, followed by cultural programs and Anna Prasadam distribution from 8:30 PM to 10:00 PM.

- Organizers extend a warm invitation to devotees



Katta Shiva Subramanyam
CEO, "NetiDhathri 9 Digital Media Editor, Neti Dhathri , Director, Dhathri Groups Ph: 8520007444

**"We humbly invite all devotees to attend the 'Vishwashanthi Maha Yagnam' and become blessed recipients of the Divine Grace of the Almighty. Yours..."**









### History of the Yadadri Shrine

The Yadadri Lakshmi Narasimha Swamy Temple is an ancient pilgrimage site located in Telangana. It is a sacred shrine where Lord Lakshmi Narasimha Swamy—an incarnation of Lord Maha Vishnu—is enshrined. According to mythological legend, when Sage Yada performed penance in a cave at this location, Lord Lakshmi Narasimha Swamy, pleased with his devotion, appeared before him in five distinct forms. For this reason, this shrine is also known as the Pancha Narasimha Kshetram (The Shrine of the Five Narasimhas). While BRS Chief KCR served as Chief Minister, and under the guidance of Chinna Jeeyar Swamy, this temple was reconstructed entirely using stone.

According to legend, during the Treta Yuga, Sage Yada—the son of Sage Rishyasringa—performed intense penance for a prolonged period in a cave situated atop this hill, seeking the divine presence of Lord Narasimha. Pleased by his austere penance, the Lord appeared before him in five distinct forms: Jwala, Gandabherunda, Yogananda, Ugra, and Lakshmi Narasimha. Lord Jwala Narasimha appears in the form of a serpent; Lord Yogananda Narasimha in a meditative posture; Lord Gandabherunda Narasimha in the form of a mythical bird; Lord Ugra Narasimha in the fierce form used to slay Hiranyakashipu; and Lord Lakshmi Narasimha appears as a serene deity, accompanied by Goddess Mahalakshmi. Here, the Lord is Swayambhu (self-manifested), having spontaneously emerged within the cave. The hill came to be known as Yadagiri Gutta because Sage Yada performed his penance there. The origins of this temple can be traced back to the Skanda Purana. A golden Sudarshana Chakra (divine discus) is mounted atop the temple spire; it is believed that this discus serves to guide devotees and, at times, rotates of its own accord.

Following 2014, the temple was reconstructed as a massive stone edifice, adhering strictly to traditional architectural methods and eschewing the use of steel. This temple is situated in the Yadadri Bhuvanagiri district, approximately 60 kilometers away from the city of Hyderabad. The temple follows the revered Tenkalai tradition within the framework of Vaishnava Agama Shastras. Since Lord Narasimha is enshrined here in five distinct forms, this site is known as the "Pancha Narasimha Kshetram."

Historical records indicate that the Kakatiyas visited and developed this temple in the 12th century CE, followed by the Vijayanagara Emperor Sri Krishnadevaraya in the 15th century. The presiding deity here is also revered as "Vaidya Narasimha." Devotees firmly believe that performing Mandala Pradakshinas (ritual circumambulations) for a period of forty days cures chronic ailments and alleviates astrological afflictions.

Following the formation of the state of Telangana, its first Chief Minister, KCR, undertook the ambitious and prestigious task of reconstructing this temple. The temple's construction was executed in a magnificent manner—adhering strictly to the principles of Agama Shastras—using only black stone (Krishna Sila) and completely eschewing the use of cement or steel. Furthermore, the Vimana Gopuram (spire) crowning the sanctum sanctorum was extensively plated with gold.

Scan the QR code to access this news on NetiDhathri.

# అదుపు తప్పుతున్న తినుబండరాల విక్రయాలు

▶▶సినిమా హాళ్లలో ఉన్నదాని కంటే అధిక ధరల అమ్మకం





**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలో అడ్రెస్,తయారీ తేదీ,గడువు తేదీ లేని తినుబండరాల విక్రయాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి.బస్టాండ్ లల్లో,కిరాణా దుకాణాలు,రోడ్డు పక్కన ఉన్న బండ్లతో పాటు సినిమా హాళ్లలో కూడా ఈ తరహా ప్యాకెట్లు విస్తృతంగా అమ్ముడవుతున్నాయి.లేబుల్ వివరాలు లేకుండా విక్రయిస్తున్న ఈ తినుబండరాలు వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా కొనుగోలు



చేసే చిప్స్,బిస్కెట్లు,స్వీట్లు వంటి ఉత్పత్తులు నాణ్యతపై అనుమానాలు కలిగిస్తున్నాయి.ఇదిలా ఉంటే, సినిమా హాళ్లలో రూ.10 ధర ఉన్న పానీయాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ప్రేక్షకులు ఆరోపిస్తున్నారు.సాధారణంగా బయట లభించే ధర కంటే ఎక్కువగా వసూలు చేయడం వినియోగదారులకు భారంగా మారింది.అదనంగా,పార్కింగ్ సదుపాయం పేరుతో అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు.సరైన రసీదు ఇవ్వకుండా డబ్బులు తీసుకోవడం కూడా జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ పరిస్థితులపై సంబంధిత ఆహార భద్రతా అధికారులు, మున్సిపల్ అధికారులు దృష్టి సారించి,అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**▶▶మున్సిపల్ కమిషనర్ అంజయ్య వివరణ...** అదుపుతప్పుతున్న తినుబండారాలు,అక్రమంగా సినిమా హాల్లో,బస్టాండ్ లో, కిరాణా షాపులో సైతం కల్తీ తిను బండారాలు అమ్ముతున్నట్లు స్థానికులు తెలిపారు.ఇట్టి విషయమై పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య ను మంగళవారం "నేటి ధాత్రి" చరవాణి ద్వారా వివరనా కోరగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మా దృష్టికి రాలేదని తెలిపారు.ఎక్కడైనా కల్తీ విక్రయాలు నిర్వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ అంజయ్య "నేటి ధాత్రి"తో తెలిపారు.

# క్యాతన్ పల్లి మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి...

▶▶మున్సిపల్ ఛైర్పర్సన్ గౌడిసెల సంధ్యారాణి.

▶▶స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి...

▶▶మున్సిపల్ వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత.....





**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ గౌడిసెల సంధ్యారాణి అన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకొస్తామని, స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత అన్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, బిఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్లు సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని రామాలయం చౌరస్తాలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, సూపర్ బజార్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి ,రాజీవ్ చౌక్ చౌరస్తా మీదుగా మునిసిపాలిటీ కార్యాలయానికి భారీ జన సందోహం మధ్య డప్పు చప్పుల్లతో మునిసిపాలిటీ కార్యాలయానికి బయలుదేరారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన చైర్ పర్సన్ గా సంధ్యారాణి, వైస్ చైర్పర్సన్ గా మిట్టపల్లి సరిత పదవీ బాధ్యతలు చేపట్టారు. మున్సిపాలిటీ కార్యాలయంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో రిజిస్టర్ లో మొదటి సంతకం చేశారు. నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్పర్సన్ ,వైస్ చైర్ పర్సన్ లకు కమిషనర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్పర్సన్ గౌడిసెల సంధ్యారాణి వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత లు మాట్లాడారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అంకిత భావంతో పనిచేస్తామని అన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందు వరసలో నిలుపుతామని స్పష్టం చేశారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం అత్యంత కీలకమైన దస్త్రాలపై తొలి సంతకం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ సీనియర్ నాయకులు రామిడి కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్, సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలవికాస్ ఆధ్వర్యంలో 90 రోజులు జలదానం అంబలి కార్యక్రమం



**నాగర్ కర్నూల్, నేటిధాత్రి:** నాగర్ కర్నూల్ జిల్లా రాంనగర్ కాలనీలో బాలవికాస్ ఆధ్వర్యంలో ఎండాకాలం 90 రోజులు మంచినీరు అంబలి ప్రజలకుఅందిస్తామని బాలవికాస్ గ్రూప్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ పదో వార్డు మాజీ కౌన్సిలర్ బాదం సునీత నరేందర్ విచ్చేసి ఓపెనింగ్ చేశారు ఈ సందర్భంగా బాదం సునీత మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం కాబట్టి చుట్టుపక్క గ్రామ ప్రజలు ఏదో ఒక పని ప్రతిరోజు జిల్లాకు వస్తుంటారు వారికి ఎండాకాలం దృశ్య మంచినీరు అంబలి స్వచ్ఛందంగా అందిస్తున్నందుకు బాలవికాస్ గ్రూప్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు వారికి తన వంతు సహాయంగా ఈ అవసరం ఉన్న చేస్తానని బాలవికాస్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బాలవికాస్ కళ్యాణి గ్రూప్ సభ్యులు పదో వార్డు ప్రజలు పాల్గొన్నారు

# వనపర్తి లో కారు ప్రమాదం రోడ్లు విస్తరణ చేయాలి

తెలుగుదేశం పార్టీ నేత కొత్త గొల్ల శంకర్



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణంలో మిగిలిన రోడ్ల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నేత కొత్త గొల్ల శంకర్ మాజీ ఎంపీ టి సి బాలస్వామి ఒక ప్రకటన లోప్రభుత్వన్ని కోరారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు రోడ్డు లో మంగళవారం ఉదయం కారు ప్రమాదంలో డివైడర్ కు తగలడముతో కారు ముందరి భాగం దెబ్బ తిన్నదని పెను ప్రమాదం తప్పిందని రోడ్డు చిన్నా గా ఉండము వల్ల గతంలో బస్ డిపో గోడ దగ్గర కారు ప్రమాదంలో ఒక వ్యక్తి కాలు విరిగి గాయపడ్డారని గారు పేర్కొన్నారు వెంటనే ఎమ్మెల్యే మేగారెడ్డి జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోని వనపర్తి లో వెంటనే రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని వారు కోరారు

# కరెంట్ సమస్యలు తీర్చేందుకు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



▶▶మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్

▶▶వివేకానంద కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**నర్సంపేట, నేటిధాత్రి:** 10 వ వార్డులో ఉన్న కరెంట్ సమస్యలను తీర్చడం కోసం నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామనంద్ అన్నారు.నర్సంపేట పట్టణంలోని 10వ వార్డు వివేకానంద కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ తో కలిసి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, వివేకానంద కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యలు తీవ్రంగా ఉండేవని తెలిపారు. ఓవర్‌లోడ్ కారణంగా జంపర్లు కాలిపోవడం, తరచూ విద్యుత్ అంతరాయం కలగడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని కాలనీ కొంత ప్రాంతానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పట్టణంలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే తక్షణమే విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తున్నామని, ముఖ్యంగా 10వ వార్డులో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీరామోజు రోజారాణి, విద్యుత్ శాఖ ఏఈ అశోక్, వార్డు సభ్యులు దార గణేష్, అరెపెల్లి బాబు, మహేందర్, మారపెల్లి అశోక్, పాశికంటి రమేష్, లైన్ ఇన్స్పెక్టర్, లైన్‌మెన్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ వార్డులో సమస్యలపై సమీక్ష.. అభివృద్ధి పనులకు హామీ

మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామనంద్



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డును మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డులోని రోడ్లు, డ్రైనేజ్, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వార్డులో త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణంతో పాటు అవసరమైన చోట సీసీ కల్వర్టులు నిర్మించి మురుగునీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మురుగు కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల దోమల బెడద పెరుగుతోందని పేర్కొంటూ, కాలువలను తరచూ శుభ్రం చేసి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సిబ్బందికి ఆదేశించారు.ఇంటింటికీ చెత్త సేకరణను క్రమం తప్పకుండా నిర్వహించడంతో పాటు, రోడ్లపై చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కటా ప్రభాకర్, వార్డు యువకులు కటా అఖిల్, కిసరి రాజు, నల్గొండ వంశీ, పుట్ట జగదీష్, చీకటి శివమణి, సాయి పటేల్, వార్డు ఆఫీసర్ సుష్మ, టౌన్ వాటర్ సప్లై ఇన్‌చార్జ్ కాట శ్రీను, వార్డు జవాన్లు మాదాసి శ్రీను, నాతి రాజు, టౌన్ ప్లానింగ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గజల్ కవి బూర దేవానందంకు ఘన సత్కారం



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా జరిగిన గజల్ సాహిత్య సదస్సు ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు సాహిత్య అకాడమీ మరియు 'స్వరవల్లరి' తెలుగు గజల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సదస్సుకు రాష్ట్రంలోని పలువురు ప్రముఖ గజల్ కవులను ప్రత్యేకంగా ఆహ్వానించగా, సిరిసిల్లకు చెందిన గజల్ కవి బూర దేవానందంకు కూడా ఆహ్వానం అందడం విశేషంగా నిలిచింది. సినారే పదాల శైలి ప్రభావంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కవి దేవానందం, ఈ సందర్భంగా తన రచన "పరిపాలన గతి తప్పితే అరాచకం తెలుసుకో! సుపరిపాలన సాగితే అభ్యుదయం తెలుసుకో!" అనే గజల్‌ను వినిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన కవిత్వం సభికుల నుంచి ప్రశంసలు అందుకుంది.కార్యక్రమంలో 'స్వరవల్లరి' తెలుగు గజల్ అకాడమీ అధ్యక్షురాలు హిమజా రామం 'లయన్' మిరియాల విజయలత, జస్టిస్ మల్యాద్రి చేతుల మీదుగా బూర దేవానందంకు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రచయితల సంఘం, మానేరు రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సమితి అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులు కవి బూర దేవానందంకు అభినందనలు తెలిపారు.

# భూముల కబ్జాలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..?

▶▶నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్.... ▶▶రైతుల పరామర్శకు వెళ్తున్న సమయంలో అరెస్ట్ అన్యాయం.... ▶▶భూముల కబ్జాలు, మైనింగ్ దందాలపై ప్రశ్నించినందుకే టార్గెట్.... ▶▶ప్రతిపక్షాలను అణచివేయడం అప్రజాస్వామికం.... ▶▶హరీష్ రావు అరెస్టు పట్ల పెద్ది సుదర్శన్ రెడ్డి ఖండన......



**నర్సంపేట, నేటిధాత్రి:** భూముల కబ్జాలు, మైనింగ్ దందాలపై ప్రశ్నించినందుకే టార్గెట్ చేసి మాజీ మంత్రి హరీష్ రావును అరెస్ట్ లు చేస్తారా అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్ అయ్యారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అరెస్టును నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది తీవ్రంగా ఖండించారు. పరిగి నియోజకవర్గంలోని కళాపూర్, రాపోల్ గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరిట భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న సమయంలో హరీష్ రావును అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు.ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం, మంత్రులు చేస్తున్న మైనింగ్ మరియు భూముల దందాలను అసెంబ్లీలోనూ, బయట మీడియాలోనూ ప్రశ్నిస్తున్న హరీష్ రావును కోకాపేటలోని నివాసంలో గృహనిర్బంధం చేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా ప్రజల భూములను కబ్జా చేస్తోందని ఆరోపించారు.కబ్జాలు, అక్రమ మైనింగ్ దందాలను అరికట్టాల్సిన ప్రభుత్వం ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని గృహనిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఇటీవల అదిలాబాద్‌లో అక్రమ అరెస్టులు చేయమని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు విరుద్ధంగా వ్యవహరించడం పిరికిపాందా చర్యగా అభివర్ణించారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా అందకపోవడం, రుణమాఫీ అమలు కాకపోవడం, ఎరువులు సకాలంలో అందకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తోందని మండిపడ్డారు.ప్రజల పక్షాన పోరాటం చేస్తే కేసులు, అరెస్టులు చేయడం కొత్త కాదని, పోలీసుల బలంతో ప్రతిపక్షాలను అణచివేయాలనే ప్రయత్నాలు అప్రజాస్వామికమని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు ఎలాంటి బెదిరింపులకు భయపడరని పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

# మున్సిపల్ చైర్మన్ షాపు దగ్గర రోడ్డు ఆక్రమణ



▶▶రోడ్ల విస్తరణ కు అడ్డు పడుతున్నారు...

▶▶మార్నింగ్ వాకింగ్ లో రోడ్ల విస్తరణ పై ఎమ్మెల్యే ప్రజలకు హామీ

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో రాజావారి పాలిటెక్నిక్ కళాశాల దగ్గర మున్సిపల్ చైర్మన్ షాపు దగ్గర దాదాపు 10 ఫీట్ల స్థలం ఆక్రమించు కొని వారు వనపర్తి లో రోడ్ల విస్తరణ పనులు జెరగకుండా పదవిని హోదా అడ్డం పెట్టుకొని అడ్డుకోవడం సారి కాదని జిల్లా అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ షాపు నుండి కొలతలు తీసుకోని రోడ్డు సెంటర్ చేసి విస్తరణ కటి శీగి చేయాలని ఆయన డిమాండ్ చేశారు వనపర్తి లో గోపాల్పేట రోడ్డు, చిట్యాల రోడ్డు నుండి రాజీవ్ చౌక్ వరకు గత ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన రోడ్డు వెడల్పు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత విస్తరణ చేయలేదని వనపర్తి లో రోడ్డు వెడల్పు కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నది ఎమ్మెల్యే రెండు సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు చేస్తాము అంటూ, వాకింగ్ చేస్తూ ప్రజలకు హామీ ఇచ్చారని ఇచ్చి న హామీ నెరవేర్చలేదని ఆయన విమర్శించారు,జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ప్లానింగ్ .బోర్డ్ వైస్ చైర్మన్ వెంటనే వనపర్తి లో పెబ్బేరు కొల్లాపూర్ కొత్తకోట రోడ్డును ప్రమా దాలు జెరగకుండా వెంటనే రోడ్డు కటి శీగ్ చె యిశీచాలని డాక్టర్ సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు



డాక్టర్ తిక్క వినోద్ కుమార్

**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి మమత హాస్పిటల్ వైద్యులు డాక్టర్.తిక్క వినోద్ కుమార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని,ప్రతి వ్యక్తి తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి కారణంగా అనేక రకాల వ్యాధులు పెరుగుతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం,సమతుల్య ఆహారం తీసుకోవడం,సరైన నిద్రపోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని భూపాలపల్లి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు తెలిపారు.

# పాడైపోయిన బోరు మోటర్ పున ప్రారంభం.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో గత కొన్ని నెలలుగా బోరు మోటర్ పనిచేయకపోవడంతో. గ్రామంలోని ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు గురవుతుండగా స్థానిక సర్పంచ్ గడ్డం రచన మధుకర్. ఆధ్వర్యంలో ఇంద్రమ్మ కాలనీ గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద 15 నెలలుగా పాడైపోయిన బోరు మోటర్ ను పున ప్రారంభించి గ్రామ ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కొన్ని రోజులుగా గ్రామంలో నీటి బోరు పనిచేయకపోవడంతో గ్రామంలోని ప్రజలు నీ రు లేక ఇబ్బందులు గురవుతుండగా. సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి కష్టాలు లేకుండా ప్రజలకు మళ్లీ బోరు బాగు చేయించి ప్రజలకు నీటి కష్టాలు తొలగించే విధంగా బోరును పున ప్రారంభించామని ఈ సందర్భంగా తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో. ఉపసర్పంచ్ కొండ శ్రీకాంత్. వార్డు సభ్యులు వడ్డేపల్లి రమ. ముందాటి శారద. నాయకులు రచ్చ మల్ల సుదర్శన్. గాలి వీరేశం. అలువాల ప్రశాంత్. దిండిగాల లక్ష్మి. నాగిళ్ల. సత్యవతి. రాచర్ల వాణి. పుష్పలత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్ట్ ను ఖండించిన నాగుర్ల



**నడికూడ, నేటిధాత్రి:** మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర సాధకులు,తొలి ముఖ్యమంత్రి,తెలంగాణ జాతి పిత,మాన్యులు కేసిఆర్ ఆదేశాలమేరకు అలుపెరుగకుండా అవిశ్రాంతంగా తెలంగాణ ప్రజల పక్షాణ నిలబడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వ,కాంగ్రెస్ మంత్రుల భూ కుంభకోణాలను, ఆక్రమణలను వెలికి తీస్తూ బాధితులైన రైతులకు,భూ యజమానులకు అండగా నిలుస్తున్న మాజీ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ ఎల్ పి ఉ పనాయకుడు,సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు ముందస్తు అక్రమ అరెస్ట్ దుర్మార్గం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన పేరు మీద చేస్తున్న భూ కబ్జాలు,భూ ఆక్రమణలు, అవినీతి,హామీల వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బీ ఆర్ ఎస్ నేతలను అక్రమంగా చేసిన అరెస్టు లను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిన్న ముఖ్యమంత్రి మేము ఎవరిని అరెస్టు చేయడంలేదు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉందని,మమ్ములను విమర్శించినా అధికారం ఉపయోగించడం లేదు అని చెప్పిన 24 గంటలు గడవక ముందే పర్యటనకు పోవలసిన హరీష్ రావు తో సహా బీ ఆర్ ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేశారో ముఖ్యమంత్రి జవాబు చెప్పాలన్నారు. హరీష్ రావు, కేటీఆర్ ఇటీవల బయటపెట్టిన భూ కుంభకోణాలు ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తున్నాయని, నిత్యం నిరంతరం ప్రభుత్వ దుర్మార్గాలను ఆధారాలతో సహా ఎత్తి చూపుతూ, ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేస్తున్న హరీష్ రావు అరెస్ట్ ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనం,నిర్బంధాలు చేసినా,అరెస్టులు చేసినా బీ ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలను ఉధృతం చేస్తుంది,ప్రజా కోర్టులో ఈ ప్రజావంచక కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# క్యాతన్ పల్లి అభివృద్ధికి అధికార కాంగ్రెస్ పార్టీ సహకరించేనా...

▸▸చైర్మెన్ పీఠం కైవసం చేసుకున్న బిఆర్ఎస్, సిపిఐ కూటమికి పెద్ద సవాలేనా...?





**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నిక రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో ఎట్టకేలకు మున్సిపాలిటీ లో నూతనంగా బిఆర్ఎస్ సీపీఐ కూటమి పదవి బాధ్యతలు చేపట్టింది.నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు మునిసిపాలిటీ అభివృద్ధి పెద్ద సవాలు గానే నిలిచే అవకాశం లేకపోలేదు.వివరాల్లోకి వెళితే.. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ తో జత కలిస్తే అందుకు భిన్నంగా క్యాతన పల్లి మునిసిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తో జతకట్టి విజయం సాధించి 50 రోజుల నిరీక్షణానంతరం చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు. ఈ ప్రాంతంలో అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు నియోజక వర్గంలో ఈ మున్సిపాలిటీ ఉండటంతో అభివృద్ధికి మంత్రి వివేక్ సహకరించి నిధులు కేటాయిస్తారా..? లేదా అని వేచి చూడాల్సిందే. అందుకు నిదర్శనమే ఇప్పటికే గెలిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తమ వార్డుల్లో అభివృద్ధి పనుల్లో పాల్గొంటున్నప్పటికీ పోటీ చేసి ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు సైతం తమ వార్డుల్లో తామే కౌన్సిలర్లుగా భావించి అభివృద్ధి పనుల్లో కలుగచేసుకుంటు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఇక రానున్న రోజుల్లో వారే ఆధిపత్యం కొనసాగిస్తారేమో అనే సందేహాలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొందరు కాంగ్రెస్ పెద్దలు చైర్మన్ పీఠం దక్కించుకున్న కౌన్సిలర్లకు డ్రైనేజ్ కాలువలు తీయించే పని తప్ప అభివృద్ధి పనుల్లో వారికి పనేం ఉండదు అంటూ ఎద్దేవా చేస్తూ మునిసిపాలిటీలో ప్రచారం చేస్తుండడం అందుకు బలం చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఏదేమైనా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కింది స్థాయిలో ఉన్న నాయకులు మంత్రిని తప్పుదోవ పట్టించకుండా ఉంటే మంత్రి వివేక్ వెంకటస్వామి సైతం మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తారనే ఆశాభావం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

▸▸మాదకద్రవ్యాలు,గంజాయి లాంటి పదార్థాలను కనిపెట్టే నార్కోటిక్ డాగ్స్ చే తనిఖీలు....

▸▸అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.... ▸▸అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.... ▸▸సరైన పత్రాలు లేని 23ద్విచక్ర వాహనాలు,15 లీటర్ల మద్యం స్వాధీనం....

▸▸సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి....



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని సిక్ వాడలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మంగళవారం రోజున ఉదయం డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాలు,నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్విర్ సింగ్ చందర్ సింగ్‌లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (Sense of Security) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం





లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు..

ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు శ్రీకాంత్,ఉపేందర్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శ



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రం సర్పంచ్ మోయిజ్ తండ్రి యూనిస్ అనారోగ్యంతో మృతి చెందగా చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి, యూనిస్ భౌతిక గాయానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మామిడి తిరుపతి, గంట్ల వెంకట్ రెడ్డి, పూడూరీ మల్లేశం, వీర్ల రవీందర్ రావు, జూపాక మునిందర్, పంజాల జగన్ మోహన్ గౌడ్, నాగి శేఖర్, గునుగొండ అశోక్ కుమార్, లంక మల్లేశం, మోహన్ రావు, అబ్దుల్ అజీజ్, పెసరి రాజమౌళి, నర్సయ్య, లచ్చయ్య, ఉప్పల గంగన్న, కరభూజ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి వి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం వేడుకలు

**మంచిర్యాల, నేటిధాత్రి:**





చెన్నూరు ఎస్ జి వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కెవి సత్యనారాయణ,టిఆర్‌పి ఎస్ఎంఎ జిల్లా కార్యదర్శి కోరల్ల శ్యాంసుందర్,టిఆర్‌పి ఎస్ఎంఎ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ సమీర్,సి ఆర్ పి పుప్పాల ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నవోదయ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఎంఈఓ కెవి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే నవోదయలో ఆరవ ర్యాంక్ సాధించిన చిలువేరు శ్రీహసన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# సీసీ కెమెరాల పునరుద్ధరణ ఎస్సై ముప్పు సురేష్ చొరవ ప్రశంసనీయం

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**



మొగుళ్లపల్లి గ్రామంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన సుమారు 24 సీసీ కెమెరాలు కొంతకాలంగా పనిచేయకుండా వృథాగా ఉండటం గమనించబడింది. ఈ కారణంగా గ్రామంలో భద్రతా వ్యవస్థ కొంత మేర బలహీనపడిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని గమనించిన మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ స్వయంగా చొరవ తీసుకుని, ప్రత్యేక శ్రద్ధతో ముందుండి కెమెరాల మరమ్మతు పనులు చేపట్టించి, అన్ని సీసీ కెమెరాలు తిరిగి సక్రమంగా పనిచేసేలా చేశారు. ఆయన పట్టుదలతో చేసిన ఈ చర్య గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. సీసీ కెమెరాల పునరుద్ధరణతో గ్రామంలో నేరాల నియంత్రణకు దోహదపడటమే కాకుండా, అనుమానాస్పద సంఘటనలను పర్యవేక్షించేందుకు మరియు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు పోలీసులకు సహకారం లభిస్తోంది. దీంతో గ్రామ ప్రజల్లో భద్రతపై నమ్మకం పెరిగి, పోలీసులపై విశ్వాసం మరింత బలపడింది.

# నర్సంపేటను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం



## మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ తెలిపారు. పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆమె స్పష్టం చేశారు.నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి–శ్రీనివాస్‌లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఇటీవల రూ.90 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టుల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.జయశ్రీ థియేటర్ నుంచి పెద్ద కాలువ వరకు, భవాని టెంట్ హౌస్ నుంచి పెద్ద కాలువ వరకు, సెంట్రల్ బ్యాంక్ నుంచి



పెద్ద కాలువ వరకు సీసీ రోడ్లు, కాలువలు నిర్మించడంతో పాటు ఇతర కాలనీల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పెద్ద కాలువపై డబుల్ సీసీ రోడ్డు, సంజీవని అనాథ ఆశ్రమం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు వివరించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, వార్డులో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకుంటామని, పారిశుద్ధ్యం, సానిటేషన్ పనులను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి ఆదేశించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్,స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# దేవాదుల పథకం ప్యాకేజ్-5 కెనాల్‌ను వెంటనే పూర్తి చేయాలి

▸▸రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయ్

▸▸తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం

**నర్సంపేట, నేటిధాత్రి:**



జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం ప్యాకేజ్-5 ఎల్ఎంసి డిసి-3 కెనాల్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్లపైడి డిమాండ్ చేశారు.మంగళవారం తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈర్లపైడి మాట్లాడుతూ, నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామం నుంచి దబ్బరిపేట, మేడపల్లి, రామారావు తండా, నర్సింగాపురం, ఇటుకలపల్లి, ఆకుల తండా, ఎనగల్ తండా, ముత్తూజిపేట, రాజుపేట దామెర చెరువు వరకు సుమారు 11.905 కి.మీ మేర కెనాల్ నిర్మాణం చేపట్టి దాదాపు 5 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించారని తెలిపారు.అయితే సంబంధిత కాంట్రాక్టర్ ఆరు సంవత్సరాల క్రితమే పనులను అసంపూర్తిగా వదిలివేయడంతో కెనాల్ పూర్తికాక సాగునీరు అందక ఈ సీజన్‌లో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కెనాల్ పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కూడా అందలేదని పేర్కొన్నారు.రాబోయే పంట సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ వేసవిలోనే పనులను పూర్తి చేసి సాగునీరు అందేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్టర్, ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు భూమా అశోక్, ఎలకంటి కుమారస్వామి, సుక్క వీరన్న, నూకల మరి సదానందం, బోనగిరి సారన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్యం పై దృష్టి పెట్టడం అవసరం

**భూపాలపల్లి, నేటిధాత్రి:**





జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చెల్పూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్సార్ దిలీప్ కుమార్ నాయక్ ప్రజలు డ్రగ్స్ కు మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ప్రజలు పాల్గొనడం జరిగింది

# ఘనంగా శ్రీ వరవర రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు.



**కోదాడ, నేటిధాత్రి:** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో కొలువై ఉన్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వరవర రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేడుకలను దేవాలయ నూతన చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కళ్యాణాన్ని దంపతులు పీటల మీద



కూర్చొని వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు.

స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో ఉన్న యువకులకు భక్తితో పాటు గ్రామ యువకులలో ఉన్న ప్రతిభను గుర్తించటానికి రెండు రోజులపాటు వాలీబాల్, క్రికెట్, కబడ్డీ ఆటల పోటీలను నిర్వహించి



గెలుపొందిన విజేతలకు బహుమతులను కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలచే బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాల అనంతరం దేవాలయం నందు సాంస్కృతిక కార్యక్రమాలు, రికార్డింగ్ డాన్స్ కార్యక్రమాన్ని గ్రామమునందు కనుల పండుగగా నిర్వహించారు. చివరి రోజు గ్రామం నందు బండి ఎడ్ల పందెం వేడుకలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు నగదు బహుమతిని దేవాలయ కమిటీ చైర్మన్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, కమిటీ సభ్యులు మాట్లాడుతూ. శ్రీ వరవర రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాల వేడుకలను నూతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడానికి స్వామివారి కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలను ఇంత పెద్ద బాధ్యతను మా పై నమ్మకంతో కమిటీని ఏర్పాటు చేసి పదవి బాధ్యతలను చేపట్టడానికి సహకరించిన రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి లకు కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు సహకరించిన దాతలకు పెద్దలకు ఏ పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కమిటీ నూతన చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, కమిటీ సభ్యులు కంపసాటి ఐతం రాజు, పిరమర్తి తిరుపమ్మ, శెట్టి అప్పారావు, రాపోలు పెద్ద వీరయ్య, బాలే బోయిన వెంకటేశ్వర్లు, ఆత్కూరి నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య, దేవదాయ శాఖ నల్గొండ సహాయ కమిషనర్ కోదాటి భాస్కర్, దేవదాయ శాఖ మిర్యాలగూడ డివిజన్ పరిశీలకులు ఎన్. సంతోష్ రెడ్డి, దేవాలయాల కార్య నిర్వాణ అధికారి తుమ్మల వెంకట చలపతి, గ్రైన్ ఫార్ములేషన్ కొంపల్లి హైదరాబాద్ సాని కొమ్ము తరుణ్ కుమార్ రెడ్డి, గ్రామ వార్డు కౌన్సిలర్లు, బండి చిన్నకోటయ్య,సింగారెడ్డి, కాసాని శ్రీనివాసరావు, పెదమర్తి ప్రసాద్, గ్రామ పెద్దలు, నాయకులు యువకులు, తదితరులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న పీడీఎస్ బియ్యం



## జైపూర్ మండలంలో అక్రమాలపై గ్రామస్తుల ఆగ్రహం

**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం కేంద్రంలోని వివిధ గ్రామాల్లో రేషన్ షాపుల నుంచి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) బియ్యం అక్రమంగా పక్కదారి పడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలకు అందించాల్సిన బియ్యం సరైన విధంగా పంపిణీ కాకుండా మధ్యలో మాయం అవుతున్నాడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం,కొంతమంది రేషన్ డీలర్లు ప్రజలకు అందించాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు స్వయంగా కొనుగోలు చేసి,ఆ తర్వాత ఎక్కువ ధరలకు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తూ లాభాలు అర్జిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనివల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతుండగా, ప్రభుత్వ పథకం లక్ష్యం భ్రష్టు పడుతుందని వారు అంటున్నారు. ఈ వ్యవహారం కొనసాగుతున్నప్పటికీ సివిల్ సప్లై అధికారుల నుంచి సరైన చర్యలు లేకపోవడం ఆశ్చర్యకరమని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు రేషన్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గుడుంబాస్తావరాలపై పోలీసుల మెరుపు దాడి.



## 15 లీటర్ల గుడుంబా స్వాధీనం. కేసు నమోదు.

**చిట్యాల, నేటిధాత్రి:** సమాజానికి శాపంగా మారిన నాటు సారా (గుడుంబా) నిర్మూలనలో భాగంగా చిట్యాల పోలీసులు మంగళవారం రోజున కీలక చర్య చేపట్టారు. చిట్యాలమండల పరిధిలోని పసిగడ్డ తండాలో గుడుంబా తయారు చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు చిట్యాల ఎస్.ఐ పోచంపల్లి సతీష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు.?పసిగడ్డ తండాలో గుడుంబా తయారు చేస్తూ పట్టుబడిన లావుడ్య సమ్మయ్య (అలియాస్ తైలాల్) అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి సుమారు 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ తెలిపారు. అలాగే, గుడుంబా తయారీకి వినియోగిస్తున్న సామగ్రిని సంఘటనా స్థలంలోనే పోలీసులు ధ్వంసం చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.?ఈ సందర్భంగా ఎస్.ఐ సతీష్ మాట్లాడుతూ, గతంలో గుడుంబా కేసుల్లో పట్టుబడిన వారు కూడా తమ పద్ధతి మార్చుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గుడుంబా తయారీ మరియు విక్రయాల వల్ల ఎన్నో కుటుంబాలు చితికిపోతున్నాయి. గతంలో కేసులు ఉన్న వ్యక్తులు మారకపోతే, ఇకపై వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అటువంటి వారిని గుర్తించి బైండోవర్‌లి చేస్తాం" అని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్.ఐ తో పాటు హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, రంజిత్, రాజు, మరియు హోమ్ గార్డ్ రాజయ్య పాల్గొన్నారు.

# టెస్కో ఆర్డర్లురద్దు చేనేత కార్మికులపై ప్రభావం




## టెస్కో ద్వారానే వస్త్రా లను కొనుగోలు చేయాలని ధర్నా
## ప్రైవేటు టెండర్ విధా నాన్ని రద్దు చేయాలని డిమాండ్

**శాయంపేట, నేటిధాత్రి:**

శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘు కార్మికులు టెండర్ విధానాన్ని రద్దుచేసి టెస్కో ద్వారానే కొనుగోలు చేయా లని ధర్నా చేశారు. అలాగే ప్రైవేటు టెండర్ల విధానాన్ని రద్దుచేసి ఇప్పటికి ఏప్రిల్ ఒక్కటే తారీకు నుండి వస్త్రా లు టెస్కో నుండి కొనలేమని ప్రభుత్వం ఖరీదు చేయమని చెప్పడంతో చేనేత సొసైటీలు నూలుకోనడం ఆపేశారు చేనేత కార్మికులకు ఇకనుంచి పని ఉండదని అన్నారు .ప్రై వేటు వ్యక్తులకు ఇచ్చారు అని చెప్పడంతో చేనేత కార్మికులు అయోమయంలో పడ్డారు అయ్యో మాకు ఉపాధి కోల్పోతే మేము ఎక్క డికి పోవాలని ఆందోళనలో పడ్డారు.ప్రభుత్వం తొందరగా స్పందించి ఆర్డర్ అన్ని టెస్కో కి ఇవ్వాలని చేనేత కార్మికుల ధర్నాకు దిగారు. ఇప్పటికైనా మండలంలోని చేనేత సహ కార కేంద్రంలో సరైన పని లేక ఆందోళన చెందుతుండగా ప్రభుత్వం సైతం నుంచి వచ్చే ఆర్డర్లు రాకపోవడంతో దార మని పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి టెస్కో కు ఆర్డర్లు ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలని , ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లు చేనేత సంఘాలకు అప్పగించి వారి ఆర్థిక పురోగాభివృద్ధికి సహక రించాలని కోరారు. ఈ కార్య క్రమంలో దిడ్డి రమేష్ బూర లక్మినారాయణ, బాసని నవీ న్ ,దుబాసి రవి దాసరి రమేష్ వడ్డేపెల్లిశ్రీను వనం దేవ రాజ్ సామల భిక్షపతి కుసుమశ రత్, తుమ్మ ప్రభాకర్ చేనేత కార్మికుల పాల్గొన్నారు.

# అయ్యా సార్లు అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు మా గోడు వినరా

**మెట్‌పల్లి, నేటిధాత్రి:**



మెట్పల్లి పట్టణంలోని వెల్లుల రోడ్డు హనుమాన్ నగర్ కాలనీ బచ్పన్ స్కూల్ దగ్గర వివరాలకు వెళ్తే మెట్పల్లిలోనే కళానగర్ ఎలా అభివృద్ధి చెందిందో హనుమాన్ నగర్ కాలనీ ఏడవ వార్డు దినదిన అభివృద్ధి చెంది రియల్ ఎస్టేట్ బిల్డర్ల వాళ్లకు అడ్డగా మారి ప్లాట్స్ కొంటూ అమ్ముతూ ఇండ్లు కొంటూ అమ్ముతూ డ్రైనేజీలు లేక డ్రైనేజీలు ఇష్టం వచ్చినట్టు వాళ్ల ఇస్తాను సారం



చేసుకుంటూ పోతున్నారు సామాన్య జనాలకు ఇబ్బందిగా మారి అధికారులు చూచి చూడనట్టు వదిలేయడం వల్ల హనుమాన్ నగర్ బచ్పన్ స్కూల్ దగ్గర మున్సిపల్ అధికారులు డ్రైనేజీ తవ్వి పూర్తి చేయకుండా వదిలేయడం వల్ల ఇక్కడ నివసిస్తున్న కాలనీవాసులకు తీవ్ర ఇబ్బంది అయి అనారోగ్యం పాలవుతున్నారు ఎండాకాలం కాలనీవాసులకు చెరువులు తలపిస్తున్నాయి దోమలు మురుగునీరు వాసన భరించలేక సతమతమవుతున్నారు ఎండాకాలమే ఇలా ఉంటే వర్షాకాలం ఏ విధంగా ఉంటదో అని కాలనీవాసులు భయాందోళనలో ఉన్నారు అధికారులకు ప్రజా ప్రతినిధులకు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా తూతూ మంత్రంగా వచ్చి ఏదో చేసిన మా అంటే చేసినాము అనే విధంగా చేసి వెళ్తున్నారు ఆరోగ్యాలు దెబ్బతిని హాస్పిటల్ వెంట తిరుగుతున్నారు, ఇప్పటికైనా అధికారులు చర్య తీసుకోవాలని కాలనీవాసులు విన్నవించుకుంటున్నాం.

# ప్రభుత్వ భూమిని కాపాడాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత.

**చిట్యాల, నేటిధాత్రి:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామంలో అసైన్డ్ వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 274 / 52 / 1 మరియు సర్వేనెంబర్ 274/ 53 3 ఎకరాల 14 గుంటల భూమి అక్రమార్కుల చరణుండి విడిపించాలని చిట్యాల తాసిల్దార్ కు వి సి కె పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చల్లగరిగేగ్రామ ప్రజల ప్రయోజనాల కు ఇప్పించాలని, అక్రమార్కులు బావి తవ్వి మోటార్ బిగించి గంధం చెట్లు మరియు టేకు చెట్లు పెట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారి చెర నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని, ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టి కబ్జా ద్వారా భూభారతిలో అతి సర్వే నెంబర్ను ప్రభుత్వ భూమిగా నమోదు నమోదు చేయాలని అన్నారు, అలాగే సిరిపెల్లి రమేశ్ తండ్రి ఒదయ్య గ్రామం చల్లగారిగ మండలం చిట్యాల జిల్లా జయశంకర్ చల్లగరిగె కి గ్రామంలో సుమారు 15000 మంది జనాభా కలిగిన ఊరు 5000 మంది ఓటర్లు కలిగిన పెద్ద గ్రామం పంచాయతీ చల్లగరిగే బస్టాండ్ కు నుండి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకుని ఉన్న అత్యంత విలువైన అసైన్డ్ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 274/ 52 లో రెండు ఎకరాల 30 గుంటల గుంటలు సర్వేనెంబర్ 274/ 53 లో 20 గుంటల భూమి ఆట్టి భూమిని బండి చంద్రమౌళి తండ్రి వెంకటయ్య ఆక్రమించి వారి కుమారులు బండి సతీష్ తండ్రి చంద్రమౌళి ట్రాఫిక్ ఎస్ఐ మరియు బండి శశికుమార్ తండ్రిచంద్రమౌళి సింగరేణి ఎంప్లాయ్ కు పంపిణీ చేసినారు, ఇద్దరూ అట్టి భూమిని అసెండు భూమిలో గంధం చెట్లు టేకు చెట్లు పెట్టి బావి తవ్వి మోటర్ బిగించి వ్యవసాయం చేస్తున్నారు, కానీ పి ఓ టి చట్టం1977 ప్రకారం ప్రభుత్వ భూమిని అమ్మడం కొనడం నిషేధం కావునలి దయగలవారై బండి సతీష్ ఎస్ఐ బండి శశి సింగరేణి ఎంప్లాయ్ చెర నుండి ప్రభుత్వ అసైన్ భూమిని విడిపించి గంధం చెట్లు టేకు చెట్లు వ్యవసాయ పంపు మోటార్ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూభారతిలో ప్రభుత్వం భూమిగా నమోదు చేసి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టి ఇట్టి భూమిని చల్లగరిగే ప్రజా ప్రజల ప్రయోజనాల కోసం వాడకలోకి తీసుకోవాలని,గతంలో కలెక్టర్ కి ఆర్డిఓ కి ఎమ్మార్వో కి గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇట్టి విషయాన్ని వాళ్ళ దృష్టికి డాక్యుమెంట్ రూపంలో తీసుకుపోవడం జరిగిందిఅని వాటి డాక్యుమెంట్ జత పరచడం జరిగింది. అని తెలిపారు, ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరినారు ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ నాయకులు అంబాల అనిల్ కుమార్, సిరిపెల్లి రమేష్ శనిగరపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం గ్రామంలో హెల్త్ క్యాంప్.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం .రామచంద్రపూర్ గ్రామంలో. హెల్త్ క్యాంపు నిర్వహించారు. సందర్భంగా. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు 99 వ రోజుల్లో భాగంగా రామచంద్రపూ ర్ గ్రామంలో నేరెళ్ల .పి .ఎస్. సి ఆధ్వర్యంలో. NCD.(హెల్త్). Non - Communicable.Diseases. 30 సంవత్సరాలు దాటిన వారందరికీ హెల్త్ క్యాంపులో. స్క్రీనింగ్. అలాగే. టెస్టులుచేయడం. జరిగిందని తెలియజేస్తూ పెట్టి హెల్త్ క్యాంపు గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి. హెల్త్ క్యాంపులో. రామచంద్ర పూర్ గ్రామ సర్పంచ్ గంధం శ్రీనివాస్. ఉ ప సర్పంచ్ పొన్నాల నరసింహులు. వార్డు సభ్యులు. పద్యం శేఖర్. పొన్నాల అమృత. గ్రామ పంచాయతీ సెక్రెటరీ. లక్ష్మి. వైద్య బృందం. నేరెళ్ల మెడికల్ ఆఫీసర్. డాక్టర్ .జు. చంద్రక రెడ్డి. హెల్త్ సూపర్వైజర్. రాంబాబు. సి హెచ్ ఓ. కృష్ణమూర్తి. ఏ.ఎన్.ఎం. కర్ణ శ్రీ. ఆశ వర్కర్లు. పద్మ. లావణ్య. శంక రవ్వ. గ్రామ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభ బ్లూమ్ ఇన్నోవేటివ్ హైస్కూల్లో ఘనంగా అమ్మకు వందనం.




**కోదాడ, నేటిధాత్రి:** విద్యార్థు ల్లో తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలిపే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని విశ్రాంత ఉపన్యాసకులు సాహితీవేత్త శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్నటువంటి ప్రతిభ బ్లూమ్ ఇన్నోవేటివ్ హైస్కూల్ లో అమ్మకు వందనం కార్యక్రమం సందర్భంగా పాఠశాల చైర్మన్ యం.డి షేర్ అలీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ. విద్యార్థుల్లో తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలిపే అమ్మ కు వందనం కార్య క్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. నైతిక విలువలకు పునాది పాఠశాల అని , నైతిక విలువలు విద్యార్థుల్లో పెంపొందించేందు కు ప్రతిభ బ్లూమ్ ఇన్నోవేటివ్ స్కూల్ చేస్తున్న కృషి ప్రశంస నీయం అన్నారు. ఒక మంచి తల్లి వంద మంది ఉపాధ్యాయుల తో సమానం అన్నారు. తల్లి దండ్రులు దైవం తో సమానం అన్నారు. మరో ముఖ్య అతిథి రచయిత సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణ మూర్తి మాట్లాడుతూ అమ్మ విలువ అందనంత దూరంలో వున్నప్పుడే అర్థం అవుతుందన్నారు. తల్లి దండ్రుల ను మరవద్దన్నారు. తల్లి దండ్రుల ను చూసే బాధ్యత పిల్లల దే అన్నారు. తల్లి ఋణం ఎప్పటికీ తీర్చుకోలేని దన్నారు. అనంతరం తల్లి దండ్రులకు విద్యార్థులు పాద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ గూడెం హై స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సత్తార్, పీఎం శ్రీ జిల్లా పరిషత్ స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శ్రీమతి షేక్ రెహానా బేగం విద్యార్థుల తల్లి దండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే

▶▶గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన బడుగు అశోక్ నూతన రేషన్ దుకాణంను ఎమ్మెల్యే గండ్ర సత్యనార యణరావు ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర సరుకు లను సమయానికి, పారద ర్శకంగా ప్రభుత్వంఅందిస్తుంది గ్రామస్థాయిలో రేషన్ దుకా ణాల ఏర్పాటు ద్వారా ప్రజల కు సులభంగా సరుకులుఅందే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ఈ కొత్త రేషన్ షాప్ ద్వారా మాందా రిపేట గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికా రులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు కూడా రేషన్ సరుకులను సద్వి నియోగం చేసుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ ,శాయంపేట మండలం ఎమ్మార్వో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నా రు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది నాగర్కర్నూల్

▶▶ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ గారు



**నాగర్ కర్నూలు, నేటిధాత్రి:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నాగర్ కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్యమే మహాభాగ్యమని తల్లి శిశు ఆరోగ్య టీకాలు పారిశుభ్రత పై దృష్టి అవసరమని ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచన ఇచ్చారు మరియు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుబాటులో సేవలు తెచ్చిందని వ్యాధి నివారణకు అవగాహన కీలకమని ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ దీటుగా గవర్నమెంట్ హాస్పిటల్స్ లో ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని ఏ వ్యాధి కైనా గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్ని సదుపాయాలు ఉన్నాయని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ హాస్పిటల్ స్టాఫ్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ

▶▶కేంద్రాల వద్ద ప్రజలు సంతోషం వ్యక్తశీ చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం అందించడం పట్ల మొగుళ్లపల్లి మండలకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అభినందనీయమని వారు తెలిపారు. ప్రజలకు సకాలంలో అవసరమైన ఆహార భద్రత కల్పించడంలో ఇది కీలక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నడిగోటి రాము మాట్లాడుతూ,మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి అందించడం వల్ల ప్రజలకు సౌలభ్యం కలుగుతుందని,ముఖ్యంగా కూలీ వర్గాలకు ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రేషన్‌ను పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పంపిణీ కేంద్రాల వద్ద ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అధికారులకు సన్మాన కార్యక్రమం



**రామన్నపేట, నేటిధాత్రి:** రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని రామన్నపేట సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు ఈ ప్రాంతం యొక్క చరిత్రను వివరిస్తూ అధికారులుగా వారి యొక్క సహకారం ఉండాలని సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత నియోజకవర్గమైన రామన్నపేట ను పరిగణలోకి తీసుకోవాలని నియోజకవర్గానికి కావలసిన అన్ని రకాల ఆఫీసులు ఉ న్నాయి. నియోజకవర్గ ఏర్పాటుకు మండలంలో ఉన్న అన్ని రకాల అధికారుల సహకారం కూడా అవసరం తప్పకుండా ఉ ంటుంది ప్రభుత్వానికి నివేదిక ప్రభుత్వ అధికారులు మాత్రమే ఇవ్వవలసి ఉంటుంది వారి సహకారం తప్పకుండా ఉండాలని ఒకప్పుడు రామన్నపేట నియోజకవర్గం లో ఎంతోమంది గొప్ప నాయకులు అధికారులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని. ఈ ప్రాంతం యొక్క భౌగోళిక పరిస్థితులు ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక సదుపాయాలను నియోజకవర్గశీ ఏర్పడితే అభివృద్ధికి కావలసిన వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటుకు అధికారుల అవసరం తప్పకుండా ఉండాలని నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లుకు రామన్నపేట ఎస్సై డి నాగరాజుకు రామన్నపేట చరిత్రను వివరిస్తూ వారి యొక్క సహకారం ఉండాలని వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎస్.కె చాంద్ ఎర్ర రమేష్ గౌడ్ నియోజకవర్గ సాధన సమితి నాయకులు వర్తక వ్యాపార సంఘం నాయకులు పోతరాజు శంకరయ్య, తెలంగాణ ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య గౌడ్, పిఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు వరికల్ గోపాల్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి ఫజల్, దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమకారులు గడ్డం యాదగిరి తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ నకిరేకంటి అశోక్ బిజెపి మండల నాయకులు ఏలూరు రవి, బీఎస్పీ మండల అధ్యక్షులు నకిరేకంటి నరేష్, సాధన సమితి నాయకులు పెండం. రవీందర్ బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.

**చిట్యాల, నేటిధాత్రి:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాల మండల కేంద్రం రామ్ నగర్ కాలనీకి చెందిన చిలివేరి తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి వారి వెంట చిట్యాల మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ . బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్. వార్డు సభ్యులు శనిగరపు మొగిలి. సరిగోమ్ముల సది. గుర్రపు అశోక్. మోలుగురి కుమార్. తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం





పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034


"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం
చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"
22ND ANNIVERSARY 2004-2026
మీ కట్టా శివ సుబ్రహ్మణ్యం సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా 8520007444
మీ కట్టా రాఘవేందర్ రావ్ సీఈఓ నేటిధాత్రి దినపత్రిక 9908658888, 8297779999
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

# కాన్పు సజావుగా జరగాలంటే.. ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.



ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

# పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?



వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

# అధిక బరువుతో బాధపడుతున్నారా..

## అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.

ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%ౄ% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.



# కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా.. ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి? జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని



జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

# మెరుగైన ఆరోగ్యం కోసం ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు. మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా



సమతులాహారం　మితాహారం　తగినంత నీరు తీసుకోవాలి　మొక్కల ఆధారిత ప్రొటీన్స్

తీపి పదార్థాలకు చెక్　ఆరోగ్యకర కొవ్వులు　మనసుపెట్టి తినడం　సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

# ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు.

ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లంగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి



గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డు రాదు!

- రాజకీయాలు వేరు... అభివృద్ధి వేరు అనే బేసిక్ సూత్రం గుర్తించాలి
- మూసీ ప్రక్షాళన, అమరావతి నిర్మాణం విషయంలో ప్రతిపక్షాల వైఖరిపై విమర్శలు



నేటిధాత్రి డెస్క్ :
రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు. ఈ రెండింటిని కలగలిపి చూస్తే అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి అంశంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు చూపిన నమూనా ప్రకారం ప్రాజెక్టును అమలు చేస్తే మంచిదే. అయితే నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ ఇవ్వాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జాగా అందేలా చూడాలి. మూసీని శుభ్రపరచడంపై ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ మురుగునీటిని ఎక్కడికి, ఎలా తరలిస్తారన్నది పెద్ద ప్రశ్నగా ఉంది.

ఇప్పటి వరకు హైదరాబాద్ మురుగునీరు మూసీలోకి చేరుతోంది. దానికి ప్రత్యామ్నాయం చూపడం ప్రభుత్వ బాధ్యత. మరోవైపు మూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించడం లేదు. సూచనలు ఇవ్వకుండా కేవలం వ్యతిరేకించడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తెలంగాణను అప్పులబాట పట్టించిందనే విమర్శలు ఉన్నాయి. అలాంటి రాజకీయాల వల్ల రాష్ట్రం మరింత వెనకబడే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఇక అమరావతి విషయంలో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆయన అనుచరులు చేస్తున్న విమర్శలు కూడా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. రాష్ట్రానికి రాజధాని అవసరం లేదని చెప్పేవారు రాజకీయాల్లో ఉండటానికే అర్హులు కారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. 2019లో 151 సీట్ల భారీ మెజారిటీ వచ్చినప్పుడు అభివృద్ధి దిశగా అడుగులు వేయకుండా, మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేశారనే విమర్శలు మళ్లీ ముందుకు వస్తున్నాయి.

రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తుతో ఆటలాడుతున్నారనే అభిప్రాయం బలపడుతోంది. ప్రజలకు డబ్బు పంచితే ఓట్లు పడతాయని లెక్కలు వేసుకునే రాజకీయాలకు కాలం చెల్లిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఇప్పుడున్న అధికార పార్టీలూ జాగ్రత్తగా పాలన చేయాలని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఆయన కుటుంబంపై వినిపిస్తున్న విమర్శలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు నిర్మాణాత్మక అభివృద్ధి పనులపై కూడా దృష్టి పెట్టాలని అభిప్రాయాలు ఉన్నాయి. రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఉచిత బస్సు వంటి పథకాలు మాత్రమే అభివృద్ధి కాదని, నగరాభివృద్ధి, మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉపాధి వంటి అంశాలే నిజమైన అభివృద్ధికి కొలమానమని గుర్తుచేస్తున్నారు.

హైదరాబాద్ మహానగరంగా ఎదగడానికి మూడు దశాబ్దాలకు పైగా సమయం పట్టింది. అలాగే అమరావతి అభివృద్ధి కూడా దీర్ఘకాలిక ప్రక్రియే. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి మౌలిక వసతులు కల్పించే ఆలోచన అమలు అయితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

అందుకే రాజకీయ పార్టీలు తక్షణ లాభనష్టాల కంటే వందేళ్ల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి. అభివృద్ధిపై అవగాహన, దూరదృష్టి, నిర్మాణాత్మక దృక్పథం లేకుండా పాలన సాగితే ప్రజలు మళ్లీ క్షమించరని స్పష్టమవుతోంది.


పెద్దచెరువు కాలువ పక్కన పారిశ్రామిక షెడ్లు

# కుత్బుల్లాపూర్‌లో కబ్జాల రాజ్యం

- కుంటలపై కబ్జా.. కాలువలపై షెడ్లు
- స్థాయి పెరిగినా.. ఆగని ఆక్రమణలు
- ఖాళీ స్థలాలు, జలాశయాలకు రక్షణ కరవు
- హైడ్రా చర్యలేమి? అక్రమ షెడ్లు తొలగించేదెప్పుడు?



## రూ.30 కోట్ల కుంట భూమి కబ్జా ఆరోపణలు

### స్థానికుల డిమాండ్లు
- దొడ్లవారి కుంట పూర్తి స్థాయిలో సర్వే చేయాలి
- బఫర్ జోన్ ఆక్రమణలు వెంటనే తొలగించాలి
- అక్రమ షెడ్లపై హైడ్రా చర్యలు చేపట్టాలి
- కాలువ, కుంటలో చెత్త పారబోతను అడ్డుకోవాలి
- బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

కుత్బుల్లాపూర్/షాపూర్‌నగర్, నేటిధాత్రి:
జీహెచ్ఎంసీ జోన్లు, సర్కిళ్ల పునర్విభజనతో కుత్బుల్లాపూర్‌లో జోనల్ కార్యాలయం ఏర్పాటు కావడం, జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించడం వల్ల అక్రమ నిర్మాణాలు, భూ కబ్జాలు తగ్గుతాయని స్థానికులు ఆశించారు. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. జీడిమెట్ల, గాజులరామారం, చింతల్ సర్కిళ్లు కుత్బుల్లాపూర్ జోన్‌లోకి మారినా, ఆక్రమణలు మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రూ.30 కోట్ల కుంట భూమి అన్యాక్రాంతం
గాజులరామారం సర్కిల్ పరిధిలోని మెట్టుకాని గూడలో ఉన్న దొడ్లవారి కుంట సుమారు 1.02 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. ఈ కుంట పరిసరాల్లో ఎకరం భూమి విలువ సుమారు రూ.15 కోట్ల వరకు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా విలువ చేసే రెండు ఎకరాల మేర కుంట భూమి అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిగిలిన భూమి కూడా క్రమంగా మాయం అవుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### దత్తత తీసుకున్నా.. పూర్తి రక్షణ లేదు
మూడున్నరేళ్ల క్రితం మోడి బిల్డర్స్ అనే స్థిరాస్తి సంస్థ సామాజిక బాధ్యత (జూ=)లో భాగంగా ఈ కుంటను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చింది. అయితే అప్పటికే జరిగిన ఆక్రమణలను అడ్డుకునే దిశగా చర్యలు తీసుకోకుండా, కేవలం రోడ్డు వైపు కంచె నిర్మాణంతోనే పరిమితమైందని స్థానికులు అంటున్నారు. అనంతరం నీటిపారుదల శాఖ ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి, కుంట కట్టను కొంత మేర బలోపేతం చేసి వదిలేసింది.

### గుడిసెలు వేయించి.. అద్దెల వసూళ్లు
**ఇదే అవకాశంగా కొందరు వ్యక్తులు కుంట కట్టతో పాటు దాని కిందనున్న బఫర్ జోన్ స్థలాన్ని కబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడ గుడిసెలు వేయించి, ఒక్కో గుడిసెకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు అద్దెలు వసూలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో చెత్త సేకరణ, వర్గీకరణ పేరుతో తీసుకువచ్చిన వ్యర్థాలను కుంటలోనే పారబోస్తుండటంతో పరిసరాలు మరింత కలుషితమవుతున్నాయి.**

### దుర్గంధం.. వ్యర్థాల మయం
ఇంటింటి నుంచి సేకరించిన చెత్తలో పునర్వినియోగానికి పనికొచ్చే వాటిని వేరుచేసి, మిగిలిన వ్యర్థాలను కుంటలోనే పడేస్తున్నారు. దీంతో పాటు తుంగ, పిచ్చి మొక్కలు, మురుగు, గుర్రపు డెక్క పేరుకుపోవడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధంతో నిండిపోయిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### కాలువపై కూడా కన్నేశారే!
ఇదే ప్రాంతానికి సమీపంలోని పెద్ద చెరువు గొలుసుకట్టు కాలువపై కూడా ఆక్రమణదారుల కన్ను పడిందని ఆరోపణలు ఉన్నాయి. కాలువతో పాటు బఫర్ జోన్ స్థలాన్ని నిర్మాణ వ్యర్థాలతో చదును చేసి, అక్కడ అక్రమ పారిశ్రామిక షెడ్లు నిర్మిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

### హైడ్రా ఎప్పుడు కదులుతుంది?
జలాశయాలు, కాలువలు, బఫర్ జోన్‌లను కాపాడాల్సిన బాధ్యత ఉన్న సంబంధిత శాఖలు, ముఖ్యంగా హైడ్రా, ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఖాళీ స్థలాలు, చెరువులు, కుంటలు కబ్జాలకు గురవుతుండగా, అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వరద ముప్పు, పర్యావరణ నష్టం మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

- ఇక నుంచి 5 కేజీల రెండు సిలిండర్ల సరఫరా
- రాష్ట్రాలకు కేంద్రం కీలక సూచనలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
వలస కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. వారికి అందించే 5 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరాను రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది.

ఈ మేరకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాసింది. వలస కార్మికులు ఇకపై రోజుకు రెండు 5 కేజీల సిలిండర్లు కొనుగోలు చేసుకునేలా అవకాశం కల్పించాలని సూచించింది.

ఇప్పటికే అడ్రస్ ప్రూఫ్ లేకపోయినా, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఆధారంగా 5 కేజీల సిలిండర్ కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సౌకర్యాన్ని మరింత విస్తరించింది.

ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల సహకారంతో పౌర సరఫరాల శాఖ ద్వారా ఈ సిలిండర్లను అందుబాటులో ఉంచాలని కేంద్రం సూచించింది. ఎల్‌పీజీ కొరతతో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికులకు ఇది ఉపశమనంగా మారనుంది.

# కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ?

టెహ్రాన్, నేటిధాత్రి:
ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై అంతర్జాతీయంగా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆయన చాలా రోజులుగా కోమాలో ఉన్నారన్న వార్తలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి.

ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాల్లో మొజ్తాబా ప్రమేయం కనిపించడం లేదని అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. అమెరికా, ఇజ్రాయెల్ నిఘా వర్గాలకు కూడా ఆయన ఆరోగ్యంపై సమాచారం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

అయితే ఇప్పటి వరకు ఇరాన్ ప్రభుత్వం గానీ, అధికార వర్గాలు గానీ ఈ వార్తలను అధికారికంగా ధృవీకరించలేదు. అందువల్ల ఇవి ప్రస్తుతం నివేదికల ఆధారంగా వచ్చిన సమాచారం మాత్రమేనని పరిశీలకులు చెబుతున్నారు.

ఈ వార్తలు నిజమైతే ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

## పేదలపై బీజేపీ సర్కార్‌ది కక్షపూరిత వైఖరి



- ఉపాధి హామీ పని దినాలను సగానికి తగ్గించి పేదల పొట్ట కొడుతున్నారు
- పేదల పొట్టే కొట్టేలా కేంద్రం వ్యవహరిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?
- మోడీతో కొట్లాడి ఉపాధి హామీకి రావాల్సిన నిధులు తీసుకురావాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
ఉపాధి హామీ పథకాన్ని తొలగించేందుకు మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదల మీద కక్ష గట్టినట్లు వ్యవహరిస్తూ వారి నోటి కాడి కూడు లాగేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఈ మేరకు వీడియో సందేశం రిలీజ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి పని దినాలు తగ్గించటం, నిధులు ఇవ్వకపోవటంపై మోడీ సర్కార్ ను గట్టిగా నిలదీస్తూ వీడియో సందేశం రిలీజ్ చేశారు. పేదలకు మేలు చేసే ఉద్దేశంతో తెచ్చుకున్న ఉపాధి హామీ పథకాన్ని పథకం ప్రకారం తొలగించే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి చట్టబద్ధత లేకుండా చేశారని మండిపడ్డారు. చట్టబద్ధత ఉంటే నిధులు ఇవ్వడం తప్పనిసరి అవుతుందని కానీ ఈ పథకాన్ని ఒక ప్రొగ్రామ్ గా మార్చేసి నిధులు ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. భవిష్యత్ లో ఈ కార్యక్రమాన్ని రద్దు చేసిన కూడా అడిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### పని దినాలు సగానికి తగ్గింపు
ఉపాధి హామీ పథకం వచ్చిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎంతో కొంత మెరుగుపడిందని కవిత చెప్పారు. అలాంటి ఈ పథకం పని దినాలను తగ్గించటం, నిధులు ఇవ్వకుండా చేయటం ద్వారా గ్రామాల్లో పేదల కడుపు కొడుతున్నారన్నారు. తెలంగాణలో కొవిడ్ తర్వాత 2021-22 లో 14 కోట్ల పని దినాలు ఉంటే గతేడాది 7 కోట్లకు పని దినాలను తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా ఉపాధి హామీలో పని దినాలు కల్పించే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారన్నారు. వారికి ఉద్యోగ భద్రతతో, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారు?
తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే...వారు ప్రజల కోసం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పేద ప్రజల నోటికాడి కూడు లాగేస్తుంటే బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అన్యాయమన్నారు. తక్షణమే కేంద్రంలోని వారి ప్రభుత్వంతో కొట్లాడి ఉపాధి హామీకి రావాల్సిన నిధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కరువు కాలంలో గ్రామాల్లో పేదలను ఆదుకున్న ఈ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

# సీఎస్‌కేకు ఏమైంది?

చెన్నై, నేటిధాత్రి:
ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శన ఆ జట్టు అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఈ సీజన్‌లో ఆడిన తొలి మూడు మ్యాచ్‌ల్లోనూ సీఎస్‌కే ఓటమిపాలవడం ఆందోళన కలిగిస్తోంది.

ధోనీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు సీఎస్‌కేతో మ్యాచ్ అంటే ప్రత్యర్థులకు వణుకు పుట్టేది. కానీ ఇప్పుడు అదే జట్టు వరుస పరాజయాలతో కష్టాల్లో పడింది.

ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ చేతిలో సీఎస్‌కే ఓటమిపాలైంది. ముఖ్యంగా ఆర్సీబీతో మ్యాచ్‌లో భారీ స్కోర్‌ను అడ్డుకోలేకపోవడం, అనంతరం చేజింగ్‌లో విఫలమవడం అభిమానులను కలవరపెడుతోంది.

గత రికార్డులను పరిశీలిస్తే, రుతురాజ్ కెప్టెన్సీలో సీఎస్‌కే ఆడిన 22 మ్యాచ్‌ల్లో 14 ఓటములు ఎదుర్కొంది. ఈ గణాంకాలు కెప్టెన్సీపై విమర్శలకు కారణమవుతున్నాయి.

అయితే ధోనీ, బ్రెవిస్ తదుపరి మ్యాచ్‌లకు అందుబాటులోకి వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. దీంతో జట్టు మళ్లీ గాడిలో పడుతుందనే ఆశాభావం అభిమానుల్లో కనిపిస్తోంది.

సీఎస్‌కే తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 11న చెపాక్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరగనుంది.

# అంతర్జాతీయంగా అనిశ్చితి

ముంబయి, నేటిధాత్రి:
అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ప్రారంభ ట్రేడింగ్‌లోనే కీలక సూచీలు క్షీణించాయి.

ఉదయం ట్రేడింగ్‌లో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ ఒత్తిడిలో కొనసాగాయి. అంతర్జాతీయంగా చమురు ధరల పెరుగుదల, హోర్ముజ్ జలసంధి ఉద్రిక్తతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనత మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి.

మరోవైపు విదేశీ మదుపర్లు భారీగా అమ్మకాలు జరపడం కూడా ఆందోళన కలిగిస్తోంది. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాల్లో ఉన్న దేశీయ మార్కెట్లు మంగళవారం ఒత్తిడికి లోనయ్యాయి.

నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ఉండగా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం వంటి షేర్లు నష్టాల్లో కొనసాగాయి.

ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా ఉండటం, రూపాయి విలువ బలహీనపడటం, గ్లోబల్ టెన్షన్- కలిపి మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం



- 9 మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ
- ప్రాచీన ఆచారాలు మత విశ్వాసాలకు సంబంధించినవే: కేంద్రం
- ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని వాదన

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రాచీన కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల అయ్యప్ప ఆలయంలో మహిళల ప్రవేశంపై నిషేధం అమలులో ఉందని, దీనిలో వివక్ష ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడం అనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుందని, ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈ సందర్భంగా పిటిషనర్ల వాదనలు, కేంద్ర ప్రభుత్వ వివరణను ధర్మాసనం పరిశీలిస్తోంది.

కేంద్రం తన వాదనలో, ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినది ఇది న్యాయ సమీక్ష పరిధికి అతీతమైనది మతపరమైన ఆచారాలను రాజ్యాంగం రక్షిస్తుందని పేర్కొంది. శబరిమల అయ్యప్ప ఆలయంలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఆ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలవడంతో, ఇప్పుడు ఈ అంశాన్ని 9 మంది సభ్యుల ధర్మాసనం విస్తృతంగా విచారిస్తోంది.

కేంద్రం తరఫున తుషార్ మెహతా మాట్లాడుతూ, "ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలి. ప్రతి అంశాన్ని శరీర స్వేచ్ఛ, హుందాతనంతో ముడిపెట్టలేం. మసీదుకు, గురుద్వారాకు వెళ్లినా కొన్ని ఆచారాలు పాటించాల్సిందే" అని పేర్కొన్నారు.

# రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా?



హైదరాబాద్, నేటిధాత్రి:
పరిగి పర్యటనకు వెళ్లకుండా హరీష్ రావును అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆరెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, హరీష్ రావు గృహనిర్బంధం అక్రమమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని పేర్కొన్నారు. "తప్పు చేయకుంటే ప్రభుత్వానికి భయమెందుకు? రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం రైతుల భూములను బలవంతంగా సేకరించే ప్రయత్నం చేస్తోందని, కానీ రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని విమర్శించారు. రైతుల కోసం నిలబడటం ప్రతిపక్ష బాధ్యత అని స్పష్టం చేశారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆరెస్ అంటే వెన్నులో వణుకు పుడుతోంది. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులను అడ్డుకోవడం సిగ్గుచేటు" అని అన్నారు. బీఆరెస్ నాయకుల అక్రమ అరెస్టులను వెంటనే ఉపసంహరించుకుని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

- 9వ తేదీ నుంచి 29 వరకు అమలు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6:30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, వాటి ఫలితాలను ప్రకటించడం నిషేధమని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ నిర్దిష్ట కాలంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 126ఎ ఉల్లంఘనగా పరిగణిస్తామని హెచ్చరించింది.

ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష , జరిమానా లేదా రెండూ విధించవచ్చని తెలిపింది.

కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరితో పాటు కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న, పశ్చిమబెంగాల్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30న వెలువడనున్నాయి.

ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత, పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థులు ఇంటింటి ప్రచారం మినహా, ఇతర ప్రచారాలకు అనుమతి ఉండదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999